

## కార్తీక పౌర్ణమి సందర్భంగా పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు



యాడికి, నవంబర్ 5 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని పలు శివాలయాల్లో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. అన్ని శైవ క్షేత్రాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. యాడికి మండల కేంద్రంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటికీటలాడాయి. శివాలయాల్లో కార్తీకదీపం వెలిగించి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల ఎదుట ధ్వజస్తంభాలపై కార్తీక దీపాలు వెలిగించారు. మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయము ఎదురుగా ఉన్న ధ్వజస్తంభంకి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభం పైన కార్తీకదీపాన్ని వెలిగించారు. ఈ కార్తీక దీపాన్ని దర్శించడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## గాజుల అలంకరణలో శ్రీ పెద్దమ్మ తల్లి



యాడికి, నవంబర్ 5 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన వేడుకల్లో పంచామృత అభిషేకం, గంగా పూజ, లలితా సహస్రనామావళి పారాయణం, మహా మంగళహారతులు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం పెద్దమ్మ తల్లికి గాజుల అలంకరణ చేసి, కోటి వత్తులతో కార్తీక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లి దర్శనం చేసుకున్నారు

## శ్రీ వాసవి మాత ఆలయములో ప్రత్యేక పూజలు



యాడికి, నవంబర్ 5 (అనంత ప్రభ)
యాడికి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం కార్తీక శుద్ధ పౌర్ణమి సందర్భంగా విశేష భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రతి నెలలాగే శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని 21 మంది దంపతులచే భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఈ వ్రతాంతరం తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ, పల్లకి సేవ, కార్తీక లక్ష దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ వెన్నెల భోజనం ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘ ప్రతినిధులు తెలిపారు.

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, నవంబర్ 5 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు క్యాంపు కార్యాలయంలో రూ. 31,49,207 సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు.

## చెరువుకట్ట కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమం



అనంతపురము, నవంబర్ 5 (అనంత ప్రభ)
"కార్తీక పౌర్ణమి" పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక చెరువుకట్ట కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం నందు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని, ఆ పరమ శివుని ఆశీసులు అందరిపై ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆరోగ్య భద్రత కోసమే కోటి సంతకాల సేకరణ



ఉరవకొండ, నవంబర్ 5 (అనంత ప్రభ)
విడపనకల్ మండలం గడేకల్ మరియు ఎన్.తిమ్మాపురం గ్రామాలలో వై.విశ్వేశ్వర్ రెడ్డి,యువనేత వై.ప్రణయ్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు బడుగు,బలహీన వర్గాలకు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది.దానితోపాటు ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి కళాశాలలో వైద్య బోధన కూడా ప్రారంభించడం జరిగింది.దీనికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఆర్థిక స్వలాభం కోసం ప్రైవేటుపరం చేసి బడుగు,బలహీన వర్గాల కుటుంబాలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రను ప్రతి ఒక్క పౌరుడు ఖండించి,దీనికి నిరసనగా కోటి సంతకాల సేకరణ చేసి ప్రభుత్వంలో మార్పు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు రాకెట్ల అశోక్ కుమార్,ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి,భరత్ రెడ్డి,మండల కన్వీనర్ రమేష్,సర్పంచ్ సుశీల,ఎంపీటీసీ ఓబులేష్,అంపయ్య,ప్రసాద్,ఉమాశంకర్,కోనప్ప జయరాముడు,హేమంత్,దేశాయి సిద్ధార్థ,మాలాపురం రామాంజనేయులు,ఓబులప్ప,మారయ్య,శేఖర్,ధనుంజయ రెడ్డి,శివారెడ్డి,సుంకప్ప,దుగ్గెన్న భాస్కర్ రెడ్డి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఇప్పేరు పంచాయతీ లో పొలంపిలుస్తోంది కార్యక్రమ నిర్వహించిన ఏవో శుభకర్



కూడేరు, నవంబర్ 5 (అనంత ప్రభ )
కూడేరు మండలంలోని ఇప్పేరు, నాగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో పొలంపిలుస్తోంది కార్యక్రమం మరియు రైతుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు అధికారులు,వరి, కంది, వేరుశనగ, మొక్కజొన్నతో పాటు ఇతర పంటల పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పంటలలో తగిన ఎరువుల వాడకం, పురుగుమందుల వినియోగం, వ్యాధి నిర్వహణ చర్యలపై సూచనలు ఇవ్వడంతో పాటు పంట బీమా, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల లబ్ధిని పొందే విధానం గురించి వివరించారు. అలాగే వ్యవసాయ యంత్రీకరణ ద్వారా ఖర్చులు తగ్గించుకోవడం, దిగుబడులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.సుభాకర్, ఏ ఈ ఓలు, వీహెచ్ఏలు రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు శుభవార్త!




తాడిపత్రి, నవంబర్ 5 (అనంత ప్రభ)
శ్రేష్ఠ 2026 స్కీమ్ నోటిఫికేషన్ విడుదల! ఎస్సీ విద్యార్థులకు సీబీఎస్ఈ స్కూల్స్‌లో ఉచిత సీటు మీదే!
శ్రేష్ఠ 2026 స్కీమ్ అంటే ఏంటి?
కేంద్ర సామాజిక న్యాయ, సాధికార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఎంట్రన్స్ టెస్ట్ ఫర్ శ్రేష్ఠ - ఎన్ఈటిఎస్ పరీక్ష ద్వారా ఎస్సీ బాలబాలికలకు సీట్లు కేటాయిస్తారు.
ఎంపికైతే: దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ అనుబంధ విద్యా సంస్థల్లో 9వ, 11వ తరగతుల్లో ఉచిత ప్రవేశం లభిస్తుంది.
సీట్లు: దేశవ్యాప్తంగా దాదాపు 3,000 సీట్లను భర్తీ చేయనున్నారు.
పూర్తి ఖర్చు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.
అర్హతలు:
వర్గం: ఎస్సీ (SC) బాలబాలికలు.
ప్రస్తుత తరగతి (2025-26): 8వ తరగతి లేదా 10వ తరగతి చదువుతూ ఉండాలి.
ఆదాయం: తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2.5 లక్షలకు మించకూడదు.
ముఖ్యమైన తేదీలు:
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో.
దరఖాస్తుకు చివరి తేదీ: నవంబర్ 11, 2025 (గమనిక: పైన నవంబర్ 9 అని ఉన్నా, చివరికి నవంబర్ 11వ తేదీని హైలైట్ చేయండి).
ప్రవేశ పరీక్ష (ఎన్ఈటిఎస్ 2026) తేదీ: డిసెంబర్ 21, 2025
పరీక్ష సమయం: మధ్యాహ్నం 2:00 పిఎం నుండి సాయంత్రం 5:00 పిఎం వరకు (3 గంటలు).
పరీక్ష విధానం: ఆఫ్‌లైన్ (పెన్ అండ్ పేపర్).
దరఖాస్తు చేసుకోండి:
అధికారిక వెబ్‌సైట్ (ఎన్టి ఎ):
https://exams.nta.nic.in/shreshta/
https://www.nta.ac.in/

దరఖాస్తు లింక్: దరఖాస్తు చేసుకోవడానికి మరియు నమోదు (Registration) చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.

-ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (PAAP) :
091 63053 13558 091 91333 66449
091 99497 97675

## ఆదోని భాష్యం -2 పాఠశాలలో కార్తిక పౌర్ణమి



ఆదోని, నవంబర్ 5 (అనంత ప్రభ)
ఆదోని భాష్యం -2 పాఠశాలలో మాచాని కవిత ఆధ్వర్యంలో కార్తిక పౌర్ణమి జరుపుకోవడం జరిగింది ప్రిన్సిపల్ రవి ప్రకాష్ సార్ మాట్లాడుతూ కార్తిక పౌర్ణమి అతిపెద్ద పండుగ దివ్య వెలుగుల కాంతులలో భాష్యం స్కూల్ పిల్లలు దేవత మూర్తులు విగ్రహాలు రూపాయలతో కూడిన దీపపు వెలిగించగానే చుట్టూరా అందమైన ముగ్గు ప్రత్యక్షమవుతుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అంజి హెచ్ఎం మహేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## భారత్ మాతాకీ జై ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి ఆదేశాల మేరకు పెద్ద తుంబలం గ్రామంలో



ఆదోని, నవంబర్ 5 (అనంత ప్రభ)
కూటమి నాయకులు పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ మల్లికార్జున కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానం చేయడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కొండాపురం నర్సిరెడ్డి మరియు కూటమి నాయకులు ఎల్ఐసి శారీఫ్ కొండాపురం వేణుగోపాల్ రెడ్డి గజ్జె ఈరన్న నరసయ్య గాలి వీరప్ప నరసప్ప వందగల్లు గోవిందరాజులు మరియు కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు భారత్ మాతాకీ జై

## కార్తీక మాసం సందర్భంగా శ్రీ రామలింగేశ్వరస్వామి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, నవంబర్ 5 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సనప గ్రామంలోశ్రీ శ్రీ శ్రీ శ్రీరామలింగేశ్వర స్వామి నమో నమః శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతు కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవత సన్నిధిలో విశేషమైన పూజా కార్యక్రమాలు అభిషేకాలు జరిగినవి సాయంకాలం దీప మహాలక్ష్మి పూజ,ఆకాశదీపం మరియు జ్వాలాతోరణం, మరియు విశేషమైనటువంటి స్వామి వారి ప్రాకార ఉత్సవానికి సనప గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని మ్రొక్కుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కార్తీక మాసం రెండో వారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, నవంబర్ 5 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కార్తీకమాసం సంధర్భంగా బుధవారం రోజున ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం, బంగారు కవచ అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు, శ్రీ సుబ్రహ్మణ్య కళ్యాణం, మరియు రాహు కాలం పూజలో భాగంగా కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమమలు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ప్రాంగణం స్వామివారి సన్నిధిలో పెద్ద ఎత్తున కార్తిక దీపాలను వెలిగించి స్వామివారిని మ్రొక్కుకున్నారు.

## కార్తీక మాసం రెండో వారం శ్రీ సంగమేశ్వర స్వామి కి విశేష పూజ కార్యక్రమాలు



కూడేరు, నవంబర్ 5 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని వెలసినటువంటి ప్రసిద్ధిగాంచిన శ్రీ సంగమేశ్వర స్వామి వారికి కార్తీకమాసం సంధర్భంగా బుధవారం రోజున ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ సంగమేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి తదితర విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ప్రాంగణం స్వామివారి సన్నిధిలో పెద్ద ఎత్తున కార్తిక దీపాలను వెలిగించి స్వామివారిని మ్రొక్కుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## కార్తీకమాసం సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ కమిటీ



కూడేరు, నవంబర్ 5 (అనంత ప్రభ )
కూడేరు మండల కేంద్రంలో వెలసినటువంటి శ్రీ షిరిడి సాయిబాబా కు కార్తీక మాసం రెండో వారాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ స్వామివారికి పరాభిషేకం పంచామృతాభిషేకం అలంకరణ అర్చన మహా నైవేద్యం మంగళహారతి తదితర విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ప్రాంగణం స్వామివారి సన్నిధిలో భక్తుశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి శ్రీ షిరిడి సాయిబాబాను మ్రొక్కుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## కార్తీక జ్వాల పౌర్ణమి దీపం వెలుగు



ఉరవకొండ, నవంబర్ 5 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం పెన్నాహెూబిలంలో వెలిసిన లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భము గా బుధవారం పౌర్ణమి రోజున కార్తీక జ్వాల దీపం వెలిగించడం జరిగినది,కార్తీక జ్వాలదీపోత్సవం కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఏ. యన్ ద్వారకనాథ చార్యులు, అర్చకులు యం.బాలాజీ ,పోలీసు సిబ్బంది ఏ.ఎస్.ఐ కృష్ణమూర్తి , ఆలయ సిబ్బంది మరియు భక్తాదులు పాల్గొన్నారు.

